స్థాపితము 1926 రిజిష్టర్ నెం. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి 16 సంచిక 191 * హైదరాబాదు 21—7—1963 ఆదివారము * 4 పేజీలు 7 నయాపైసలు

101825

రష్యావైపు భారత కమ్యూనిస్టుపార్టీ మొగ్గు

న్యూఢిల్లీ, జులై 20

విధ్వంసాత్మక విచ్ఛిన్నకర కార్యక్రమాలను నిలిపి వేయవలసిందిగా చైనా కమ్యూనిస్టు నాయకులకు విజ్ఞప్తి చేస్తూ భారతకమ్యూనిస్టుపార్టీ నేడొక ప్రకటనను విడుదల చేసింది. భారత కమ్యూనిస్టుపార్టీ చైనా లేఖకు సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రచురించిన జవాబు లేఖాంశాలను ఈ ప్రకటనలో బలపరిచింది. పరస్పర స్నేహసమాలోచనల ద్వారావి భేదాల పరిష్కారానికి సోవియట్ పార్టీ ఇతర సోదరభావ పార్టీల కృషికి సహకరించి చేయూత ఇవ్వాల్సిందిగా కూడా చైనా నాయకత్వాన్ని భారత కమ్యూనిస్టుపార్టీ కోరింది.

భూమి అమ్మకమునకు కలదు

బషీర్బాగ్ ప్యాలెస్ కాంపౌండ్ గోడ లోపల గల భూమి - మున్సిపల్ మంజూరి పొందిన 500 గజాలు వెయ్యి గజాల ప్లాట్లు - అమ్మకమునకు కలవు. నివాస గృహముల నిర్మాణమునకు అనువైన ఈ ప్లాట్లు పొందుటకిది సువర్ణావకాశం. బ్రోకర్లు లేరు.

వలయువారు: ఫోన్ నెం. 34847 నకు ఉదయం 9 నుండి 10 మధ్యాహ్నం 2 నుండి 5 గంటల సమయంలో ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చును.

ఇండియాతో స్నేహసంబంధాలకు రష్యా గర్విస్తున్నది

చక్కెర, ఆహార పదార్థాల అమ్మకంలో అక్రమాల నిరోధానికి తీవ్ర చర్యలు

- రాష్ట్రాలకు కేంద్రాదేశం

న్యూఢిల్లీ, జులై 20

లైసెన్సు పొందిన చక్కెర టోకు వ్యాపారస్తుడు మరో లైసెన్సు పొందిన టోకు వ్యాపారస్తునికి చక్కెర విక్రయించరాదనీ, తనకు కేటాయించబడిన చిల్లర వ్యాపారులకే ఆతడు నిర్ణీత టోకు ధరకు చక్కెర ఇవ్వాలనీ, అమ్మకం వివరాల పుస్తకం ఉంచాలనీ, ధరను ప్రదర్శించాలనీ నేడు కేంద్రం ఒక ప్రత్యేక ఉత్తర్వు జారీ చేసింది.

పంచదార అమ్మకంలో సంఘ వ్యతిరేక చర్యలకు పాల్పడే వారిని శిక్షించడానికి అనువుగా భారత ప్రభుత్వం నేడు ఈ చక్కెర కంట్రోలు ఉత్తర్వును జారీ చేసింది. చక్కెర అమ్మకములో టోకు వ్యాపారులపై ఈ ఉత్తర్వు వల్ల కొన్ని బాధ్యతలు, నిబంధనలు ఉంచబడ్డాయి.

ఆహార ధాన్యాలు, ఇతర ప్రధాన వస్తువులు చక్కెర మున్నగు వాటి అమ్మకంలో ధరల కంట్రోలుకు ఇతర అక్రమాల నిరోధానికి అవసరమైతే భారత రక్షణ నిబంధనలు అమలు పరిచే అధికారాలు రాష్ట్ర ప్రభుత్వాలకు ఇవ్వబడ్డాయి. టోకు వ్యాపారస్తులకు చిల్లర వ్యాపారస్తులకు లాభాల మార్జిన్ కొంత ఇస్తూ ప్రధాన పదార్థాల ధరలను నిర్ణయించ వలసిందిగా కూడా రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం తెలిపింది. టోకు వర్తకులు నగదు అమ్మకానికైతే ఒకటిన్నర శాతము, అరువు అమ్మకానికైతే 2 శాతము లాభం అనుమతింపబడాలనీ అలాగే చిల్లర వ్యాపారులకు కూడా లాభం మార్జిన్ నిర్ణయించ వచ్చునని తెలుపబడింది. తనకే సిబ్బందిని కూడా సమకూర్చుకుగానియమించాలని ఆదేశించారు. అక్రమాల నిరోధానికి తగు అధికారాలను జిల్లా మేజిస్ట్రేట్లకు, ఇతర ముఖ్యాధికారులకు ఇవ్వాలని రాష్ట్రాలకు కేంద్రం సూచించింది.

గమనిక

అకస్మాత్తుగా ముద్రణా యంత్రము చెడి పోయినందున నేడు వెల్వడవలసిన "వ్యాసానుబంధం" అందించలేక పోయాము; రేపు వెల్వడ గలదని పాఠకులుగమనించ ప్రార్థన.

మేనేజర్

గోలకొండ పత్రిక

సెంట్రల్ రైల్వే ముఖ్యప్రకటన

రైల్వేలు మీ సహాయం కోరుతున్నాయి

సాధారణ వ్యాపార వస్తువులు, పండ్లు, తదితర రకాల వస్తువులుగల అనేకప్యాకేజీలు తరుచు తప్పుగా పంపబడి అవి చెందవలసినవారికి అందక చాలా అసౌకర్యం కలుగడం తరుచు సంభవిస్తున్నది. పార్సెళ్లు, లగ్గేజీ మీద సరైన గుర్తు లుంచబడక పోవడమే ఇందుకు ప్రధాన కారణం. ప్యాకేజీల మీద స్పష్టముగా పెద్ద అక్షరాలతో సరైన పేరు, గమ్యస్థానం, కన్సయినీ పేరు వ్రాస్తే ప్రజలకు అసౌకర్యము నష్టం కలుగకుండా ఉంటుంది కావున యీ విషయంలో రైల్వేలు మీ సహకారాన్ని అర్థిస్తున్నాయి. పండ్ల గంపలు, సంచులకు టాగ్ లేబుల్స్ వాడడం మంచిది. వర్షంలో తడిసినా నీరు పడినా అక్షరాలు చెరగకుండా ఉండేందుకు గుర్తులకై బ్లూ పెన్సిల్ గాని ఇండెలిబుల్ ఇంకుగానివాడాలి.

రైళ్లలోముల్ని నిరోధించడంలోను, ప్రజలకు, జాతికి నష్టాలు సంభవించకుండా చేయడంలోను రైల్వేలకు సాయపడండి.

ఉస్మానియాలో అమెరికన్ విద్యార్థుల తెలుగు భాషాభ్యాసం

హైద్రాబాద్, జులై 20

సహకార గ్రామాభివృద్ధి రంగంలో పరిశోధనలు జరుపడానికై సహాయకంగా ఉండేందుకు విస్కాన్సిన్ యూనివర్సిటికి చెందిన 10 మంది అమెరికన్ విద్యార్థులు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో చేరి తెలుగు భాష అభ్యసించబోతున్నారు. వీరిలో ఐదుగురు విద్యార్థులు, ఐదుగురు విద్యార్థినులు. వీరు ఆగస్టులోనో సెప్టెంబరులోనో హైద్రాబాద్ చేరుతారు. వారు తమ అమెరికన్ యూనివర్సిటీలోనే ఒక ఏడాది తెలుగు నేర్చుకొని వస్తున్నారు, ఇక్కడో ఏడాది ఉంటారు.

నాంపల్లిలో జూద గృహంపై పోలీసుదాడి

10 మంది అరెస్టు

హైద్రాబాద్, జులై 20

నగర పోలీసు డిప్యూటీ కమీషనర్ (లా అండ్ ఆర్డరు) పర్యవేక్షణ క్రింద ప్రత్యేక పోలీసు సిబ్బంది మొన్న నాంపల్లిలో ఒక జూదపు కేంద్రంపై దాడిచేసి 10 మందిని నిర్బంధంలోకి తీసుకొన్నది. జూదపు కేంద్రంలో జూదమునకు వినియోగపడుతున్న రూ. 2712.47 న. పైసలను, అరెస్టు అయిన వ్యక్తులు ఇరానీ హోటల్ యజమానులని తర్వాత వారు బెయిలు మీద విడుదలయ్యారని చార్జిషీటు దాఖలు చేయబడుతుందని తెలియవచ్చింది.

అస్సాంకు 35 వేల టన్నుల బియ్యం

కలకత్తా, జులై 20

అస్సాం రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆహారసమస్యను పరిష్కరించుకోడంలో సహకరించేందుకుగాను జూన్ నుండి నవంబర్ వరకూ అస్సాంకు 35 వేల టన్నుల బియ్యం సరఫరా చేయడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని అస్సాం ముఖ్యమంత్రి ఛాలియా నిన్న ఇక్కడ చెప్పారు.

రాష్ట్రపతి ఆగమనం

విమానాశ్రయంలో గవర్నర్ ప్రభృతుల ఘనస్వాగతం

హైద్రాబాదు, జులై 20

రాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణ బొలారంలోని రాష్ట్రపతి నిలయంలో 8 వారాలపాటు గడుపుటకయి నేడు "రాజహంస" విమానంలో ఇక్కడకు విచ్చేశారు. బేగంపేట విమానాశ్రయంలో ఆయనకు ఘనస్వాగతం ఇవ్వబడింది.

ఆయన ప్రయాణించిన భారత వైమానిక దళానికి చెందిన ప్రత్యేక విమానం "రాజహంస" నేడు ఉదయం 11-30గంటలకు బేగంపేట విమానాశ్రయానికి చేరింది. రాష్ట్రపతి విమానాశ్రయములో స్వాగతమివ్వవచ్చిన ప్రముఖులలో రాష్ట్ర గవర్నరు దంపతులు శ్రీ ఎస్. యం. శ్రీనగేశ్ శ్రీమతి రాజ్‌కుమారి శ్రీనగేశ్, నగర మేయరు రాజ్‌కుముదినీ దేవి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పి. చంద్రారెడ్డి, రాష్ట్రఉభయ శాసనసభల అధ్యక్షులు శ్రీయుతులు బి. వి. సుబ్బారెడ్డి, మాడపాటి హన్మంతరావు, ప్రాంతీయ సంఘ అధ్యక్షులు శ్రీ టి. హయగ్రీవాచారి, రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, రాష్ట్రమంత్రులు కలరు.

రాష్ట్రపతిని గవర్నరు శ్రీ ఎస్. యం. శ్రీనగేశ్ నగర మేయరు ముదు పుష్పమాలాలంకృతుని చేశారు. తర్వాత మీగతా ప్రముఖులు పూలమాలలు వేశారు.

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ రాకసందర్భములో విమానాశ్రయంలో ఏర్పాటుచేసిన పామియానాలో చేరివున్న జంటనగరాల ప్రముఖులలో శాసనసభ్యులు, పీఠాధిపతులు, రాకుమారుడు, ప్రాంతీయ సైనికాధికారి కర్నల్ మేహతా, ఎయిర్ కమొడోర్ రత్నగర్ ప్రభృతులు కలరు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రస్తుతం ఢిల్లీలో వున్న కారణాన ఆయనస్థానేరి వెన్యూమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి రాష్ట్రపతిని విమానాశ్రయంలో వేచివున్న ప్రముఖులకు పరిచయం చేశారు.

15 నిమిషాల తర్వాత రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ కారులో బొలారంలోని రాష్ట్రపతినిలయానికి వెళ్లారు. రాష్ట్రపతిగా ఆయన ఇక్కడికి రావటము ఇది రెండవపర్యాయం. రాష్ట్రపతి రాష్ట్రములో పాల్గొనే కార్యక్రమాలు త్వరలో నిర్ణయించబడతాయని తెలుస్తున్నది.

నేటి సాయంత్రం గవర్నరు శ్రీ శ్రీనగేశ్ దంపతులు రాష్ట్రపతి నిలయంలో డా॥ రాధాకృష్ణను కలిసి కొంతసేపు ఆయనతో గడిపారు.

రేపు సాయంత్రం 6-20 లకు రవీంద్ర భారతిలో రాష్ట్రపతి డా॥ ఎస్. రాధాకృష్ణ దక్షిణభారత హిందీ ప్రచారసభ రజతోత్సవాలను ప్రారంభిస్తారు. కేంద్ర హోంమంత్రి శ్రీలాల్ బహదూర్ శాస్త్రి ఉత్సవ సభకు అధ్యక్షత వహిస్తారు.

పోచంపాడులో నెహ్రూ స్వాగతానికి ఘనసన్నాహాలు

(గోలకొండ పత్రిక ప్రత్యేక ప్రతినిధి)

పోచంపాడు, జులై 20

భారత ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ జులై 26న పోచంపాడు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయుటకు రానున్న సందర్భమున ఇక్కడ భారీఎత్తున స్వాగతసన్నాహాలు జరుగుతున్నాయి. డిచ్‌పల్లి రైల్వే స్టేషన్ నుంచి పోచంపాడు ప్రాజెక్టువరకు రోడ్డుపైనఉన్న ప్రతిగ్రామములయందు ఆర్చీలు నిర్మించుచున్నారని తెలిసినది. ప్రధానమంత్రితో రాష్ట్రముఖ్యమంత్రి డా॥ సంజీవరెడ్డి, ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీనగేశ్ మరియు మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కన్నంవార్ కూడ రాగలరని తెలుస్తుంది. భారీఎత్తున స్వాగతములు ఇచ్చుటకురాత్రింబవళ్ళు కృషిచేస్తున్నారు.

ఆర్మూరు పంచాయత్ సమితి, ప్రధాన మంత్రి నెహ్రూకు అర్గుల్ గ్రామంలో స్వాగతముఇచ్చి, 25 వేల రూపాయలు దేశరక్షణ నిధికి సమర్పించుటకు నిశ్చయించినది.

భేంగల్ పంచాయత్‌సమితి పెర్టిట్ గ్రామంలో స్వాగతము ఇవ్వగలదని తెలిసినది. జాలుకొండలో సమితి తరపున స్వాగతము ఇవ్వగలదు. నిజామాబాద్ పట్టణంనుంచి, జగిత్యాల్ నుంచి ప్రత్యేకబస్సులనుకూడ నడుపబడును. దాదాపు ఇక్కడికి ఈరోజు పలు గ్రామాలనుంచి లక్షపైన జనము రాగలదని అంచనా వేయబడినది.

ఢిల్లీనుండి రాష్ట్ర నాయకుల రాక

హైద్రాబాద్, జులై 20

కేంద్ర హోంమంత్రితో ఎ.పి.సి.సి వ్యవహారాలను గురించి చర్చించుటకై ఢిల్లీకి వెళ్ళిన రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, ప్రణాళికలశాఖ మంత్రి డా॥ ఎమ్. చెన్నారెడ్డి నేడు విమానములో నగరానికి తిరిగి వచ్చారు. బేగంపేట విమానాశ్రయములో కలుసుకొన్న విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెసు సంస్థాగత ఎన్నికల నిర్వహణ సమస్య విషయంలో తమ వాదాన్ని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రికి వేదించామని వారుభయులూ తెలిపారు. శాస్త్రి చెప్పిన విషయాలను కేంద్ర హోంమంత్రి సావధానయిగావిని వాటిని అర్థం చేసుకొన్నారని ఆయన రేపు ఇక్కడికి వచ్చినప్పుడు తన నిర్ణయాన్ని తెలుపవచ్చునని వారు పేర్కొన్నారు. కేంద్ర మంత్రి శ్రీ శాస్త్రి ఇచ్చే తీర్పు సంస్థాగత ఎన్నికలు ప్రశాంత వాతావరణములో నిర్వహించటానికి దోహదం చేయగలదన్న ఆశాభావాన్ని గొట్టిపాటిబ్రహ్మయ్య, డా॥ ఎం. చెన్నారెడ్డి వెల్లడించారు.

అణుబాంబును తయారు చేసేశక్తి ఇండియాకు ఉంది

ఐక్య రాజ్యసమితిలోని భారత శాశ్వతప్రతినిధి శ్రీ బి.ఎన్. చక్రవర్తి వెల్లడి

ఐక్యరాజ్య సమితి, జులై 20

అణుబాంబును తయారు చేసే "శక్తి" తన దేశానికి ఉందని, కానీ అది తన సూత్రాలకు వ్యతిరేకమే కాకుండా, ఎక్కువ వ్యయంతో కూడుకుంటుంది. కనుక అట్టిబాంబును భారత్ ఎప్పుడూ తయారు చేయదని ఐక్యరాజ్య సమితిలోని ఇండియా శాశ్వత ప్రతినిధి శ్రీ బి ఎన్. చక్రవర్తి నిన్న ఇక్కడ చెప్పారు.

"వత్రికా మహిళలు" చేసిన ఇంటర్వ్యూలో శ్రీ చక్రవర్తి మాట్లాడుతూ వివాదాస్పదంగా పరిశీలించిన కాశ్మీర్ భూభాగంపై పాకిస్తాన్‌కు చట్ట సమ్మతమైన, రాజ్యాంగబద్ధమైనలేదా మరే ఇతర హక్కులేదని అన్నారు.

అయితే ఈ సంకట సమస్యపై కేవలం మైత్రీభావంతోనే పాకిస్తాన్‌తో ఇండియా సంప్రదింపులు కొనసాగిస్తున్నదని ఆయన అన్నారు.

ట్రాన్స్‌మిటర్ ఒప్పందములో తప్పేమీలేదు

శ్రీమసానీ ప్రకటన

రాజ్‌కోట్, జులై 20

కమ్యూనిస్టు చైనా ప్రచారాన్ని ఎదుర్కొడానికిగాను ఇండియానుండి వాయిస్ ఆఫ్ అమెరికా ప్రసారాలకు అనుమతిస్తూ అమెరికా ఇండియా మధ్య ఏర్పరచుకున్న ఒప్పందాన్ని స్వతంత్రపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. ఆర్. మసానీ నేడిక్కడ బలపరచారు.

అట్టి ఒప్పందం చేసుకోడంలో తప్పేమీ లేదని ఆయన విలేకరుల గోష్ఠిలో చెప్పారు.

భారత జాతీయ ప్రదర్శన ప్రారంభిస్తూ కృశ్చేవ్ ఉద్ఘాటన

కనుచూపు మేరలో అణ్వాస్త్రనిషేధపుఒప్పందం

మాస్కో, జులై 20

భారత దేశముతోకల స్నేహ సంబంధాలపట్ల అనేక అంతర్జాతీయ రంగాలలో ఉభయదేశాల మధ్యగల సహకారానికి సోవియట్ యూనియన్ గర్విస్తున్నదనీ ఉభయత్రా వ్యాపారాభివృద్ధి జరిగితే ఈ సత్సంబంధాలు మరింత దృఢమై విస్తరించగలవనీ నేడు రష్యా ప్రధాని కృశ్చేవ్ భారత జాతీయ ప్రదర్శన ప్రారంభోత్సవములో ప్రారంభోపన్యాసముచేస్తూ ఉద్ఘాటించాడు. భారత వాణిజ్య మంత్రి శ్రీ మనూభాయిషా, రాయబారి శ్రీ టి. ఎన్. కౌల్‌లతోపాటు కృశ్చేవ్ ఛలోక్తులతో హుషారుగా మూడు గంటలపాటు ప్రదర్శనములో గడిపాడు.

రష్యా ప్రధాని కృశ్చేవ్ నేడొక భారతీయునికి ఆటోగ్రాఫ్ ఇచ్చాడు కూడా. ఆటోగ్రాఫ్ ఇస్తూ "ఇలాగే స్టాలిన్ కాలములో జరిగి ఉంటే విదేశస్థునికి ఆటోగ్రాఫ్ ఇచ్చినందుకు అరెస్టుచేసి కాల్చి పారేశేవారు, ఇప్పుడు రోజులు మారాయి" అని కృశ్చేవ్ వ్యాఖ్యానించారు.

ప్రదర్శన ప్రారంభోత్సవానంతరం జరిగిన అల్పాహార విందులో ప్రధాని శ్రీ నెహ్రూ ఆరోగ్యాన్నీ విశ్వశాంతికి ఆయన ప్రశస్త కృషినీ కొరుతూ కృశ్చేవు "టోస్టు" ప్రతిపాదించారు.

ప్రత్యేక వేదిక నుండి ప్రసంగిస్తూ కృశ్చేవు కాపిటలిస్టుల నుద్దేశించి ముందో వెనుకో మీరు మేమిప్పుడు అనుసరిస్తున్న మార్గానికి రావలసిన వారే: జ్ఞానోదయం కొందరికి త్వరగా అవుతుంది, కొందరికి ఆలస్యమౌతుంది" అన్నాడు. ప్రదర్శనద్వారం భారతీయ శిల్ప సంస్కృతిని ప్రతిబింబిస్తూ రెండు ఐరావతాల ప్లాస్టరాఫ్ ప్యారిస్ విగ్రహాలతో తయారైంది. ప్రత్యేక మొగలాయీ క్రీడాసరోవరం అందు నీటి ఫౌంటెన్లు సృష్టించబడ్డాయి. ఎనిమిది అశోక స్తూపాలు నిర్మించారు. సోవియట్, భారతపతాకాలు కలిసి గగన వీధిలో రెపరెపలాడాయి.

ఈ ప్రదర్శన ప్రారంభోత్సవానికై విచ్చేసిన భారత వాణిజ్యమంత్రి శ్రీ మనూభాయిషా భారతప్రజల తరపున ప్రధాని శ్రీ నెహ్రూ తరపున కృశ్చేవుకు అభినందనలు తెలిపారు. 76 దినాలలోనే ఈ ప్రదర్శనాన్ని ఏర్పాటుచేయడానికి తమ ప్రేమాభిమానాలతో రష్యా ప్రభుత్వంతో దృఢనిందుకాయనకృతజ్ఞత తెలిపారు.

రాయబారి శ్రీ టి. ఎన్. కౌల్ కూడా ప్రసంగించారు. ప్రదర్శన నిర్వాహక సంఘ సభ్యురాలు శ్రీమతి ఆర్. కె. నెహ్రూ ధన్యవాదాలర్పించారు.

"ఒప్పందం సాధ్యం"

నేడు కృశ్చేవ్ క్రెమ్లిన్ భవనములో హంగేరీ ప్రధాని కాదర్ గారు వార్సా విడు జరుపుతూ అమెరికా-బ్రిటన్లతో అణ్వస్త్ర నిషేధపు ఒప్పందం సాధ్యమేనని భావిస్తున్నానని ప్రకటించాడు. [పాక్షిక ఒప్పందానికి అంగీకరించ వద్దని చైనా ఒక ప్రకటన ద్వారా రష్యాను హెచ్చరించింది].

చర్చలు ఎట్టిఅవరోధమూ లేకుండా సాగుతున్నాయనీ ఇలాగే సాగుతే ఒప్పందం కనుచూపు మేరలో ఉన్నట్లేననీ కూడా కృశ్చేవ్ అన్నట్లు తెలుస్తున్నది. ఈ చర్చలకు హాజరవుతున్న అమెరికా ప్రతినిధి ఆవరిల్ హారిమన్‌ను తీసుకుపోయి ప్రముఖులకు నిర్ణీతమైన వేదికా సలంలో కృశ్చేవ్ కూర్చోపెట్టాడు.

రష్యావిదేశాంగమంత్రి గ్రోమికో, ఆవరిల్ హారిమన్, బ్రిటిష్ ప్రతినిధి సైల్ హాంలు విలేకరులతో మాట్లాడుతూ చర్చలు సంతృప్తికరముగా సాగుతున్నాయని ధృవపరిచారు. ఈ చర్చలుఎప్పుడుముగిసేదీ తెలుపబడలేదు

చైనా ప్రతినిధులతో విందు

కృశ్చేవ్ పాశ్చాత్య దౌత్య ప్రముఖులతో మాట్లాడుతూ ఈరాత్రి తాను చైనా ప్రతినిధివర్గంవారితో విందులో పాల్గొంటానని చెప్పాడు. బహుశా ఈ విందు చైనా ప్రతినిధివర్గానికి వీడ్కోలు విందు కావచ్చునని అభిజ్ఞ రష్యన్ వర్గమువారు అభిప్రాయము వెల్లడించారు. 5వ తేదిన మొదలైన చైనా-రష్యా సిద్ధాంత చర్చలు ముగింపుదశలోపడ్డాయనీ నేడో రేపో ముగియవచ్చునని అనుకుంటున్నారు.

చైనాకు మూడోశత్రువు కృశ్చేవ్!

హాంగ్‌కాంగ్, జులై 20

దక్షిణ చీనాలో ఇటీవల జరిగిన రాజకీయ సమావేశాల్లో చైనా రాజకీయాధికారులు రష్యా ప్రధాని కృశ్చేవ్‌ను మూడవ ప్రధాన శత్రువుగా వర్ణించారు. మొదటి శత్రువు కెనెడీ, రెండో శత్రువు ప్రధాని శ్రీ నెహ్రూ, మూడవ శత్రువు కృశ్చేవ్! పాఠశాలలు, ఇతర భవనాలనుండి కృశ్చేవ్ చిత్రాలు తొలగించి వారుధ్వంసము చేశారట కూడా.

పహల్గాంలో మేఘ పాతంవల్ల మరణాలు, ఆస్తి నష్టాలు

శ్రీనగర్, జులై 20

ఆకాశంలో ఉరుమాల్సిన మేఘము తీవ్రమైన వడగాడ్పులనంతరం భూతలానికి సతమైమై దూసుకుపోయిన ప్రమాదంలో నేడు పలువురు మృతి చెందారనీ, చాలామంది గాయపడ్డారనీ, ఆస్తికూడా విపరీతంగా నష్టమైందని తెలుస్తున్నది; వివరాలు అందలేదు.

శ్రీనగరుకు 61 మైళ్ళ దూరాన గల యాత్రిక కేంద్రం పహల్గాంలో సంభవించిన ఈ మేఘపాతం వల్ల ఉన్నతస్థాయి హోటల్ "పైన్‌వ్యూ" మరికొన్నిదుకాణాలు ధ్వంసమైపోయినట్లు తెలుస్తున్నది.

పహల్గాంలో విశ్రాంతి తీసుకుంటున్న కాశ్మీర్ పరిశీలమలమంత్రి శ్రీ డి.పి. ధార్ తక్షణవైద్య తదితర సహాయానికయి తంత్రి పంపారు. విద్యామంత్రి సాదిక్, రెవెన్యూ మంత్రి శ్రీ మీర్ ఖాసింలు లైలుదేరి వెళ్ళారు.

మహబూబ్ నగరంలో అనావృష్టిపట్ల రైతుల ఆందోళన

[గోలకొండ పత్రిక విలేఖరి]

మహబూబ్‌నగర్, జులై 20

మహబూబు నగరం జిల్లాలో వరి సాగుకు తగినవర్షము యింతవరకు పడనందున గ్రామాలలో రైతులు ఆందోళన పడుచున్నట్లు తెలిసినది. మృగశిరకార్తె ప్రారంభంలో కొన్ని ప్రాంతాలలో వర్షము పడుటవల్ల రైతులు జొన్నలు తయిదలు మొదలగు పునాస ధాన్యము వేయుటవల్ల పైర్లుపెరిగి ప్రస్తుతము వర్షములేక వాడిపోవున్నవి. చెరువులు, కుంటలు నిండే భారీవర్షాలు ఇంతవరకు పడలేదు.

మహబూబ్‌నగరం, కల్వకుర్తి, నాగరకర్నూల్, అచ్చంపేట తాలూకాలలో భారీవర్షాలు ఇంతవరకు పడలేదు- ఆత్మకూరు, మక్తల్ తాలూకాలలోగల కొన్ని గ్రామాలలో ఆర్ద్రకార్తి ప్రారంభములో పడిన వర్షాలకు చెరువులకుంటలకు కొద్దిగా నీరువచ్చినట్లు తెలిసినది. ప్రస్తుతము ఇవికూడా ఎండిపోవుచున్నట్లు తెలిసినది. కోడంగల్ తాలూకాలో వేసిన పునాసపైర్లు కొద్దిగా పెరిగి ప్రస్తుతము వాడిపోవుచున్నవని తెలిసినది.

ఈ జిల్లాలోగల దుదుకనది, నల్లవాగు, బండ్రివెల్లి వాగు ఇకా చిన్న చిన్నవాగులు ఇంతవరకు వరదలు రాక ఎండిపోయినందున ఆ ప్రాంత ప్రజలు వాటిపై ఆధారపడి యున్నందున నీటికి దోళన పడుచున్నారు. వనపర్తి, కొల్లాపురం తాలూకాలలో కూడా అక్కడక్కడ వర్షాలు పడినా వాటివల్ల లాభము కనుపించదని తెలిసినది. జిల్లా మొత్తములో వర్షాభారమునకుఆందోళనపడుచు రైతులు గ్రామాలలో భగవత్ప్రార్థనలు జరుపుచున్నారు.

బెంగుళూరు - సికింద్రాబాద్ ప్యాసింజర్‌కు ప్రమాదం

ముగ్గురు ప్రయాణీకులకు స్వల్ప గాయాలు

అనంతపురం, జులై 20

బెంగుళూరు-సికింద్రాబాదుప్యాసింజరు నిన్న సాయంత్రం 4 గంటలకు ఇక్కడి నుంచి బయలుదేరిన తర్వాత దానిబోగీ ఒకటి చెగిచర్ల-జంగాలపల్లి స్టేషన్లమధ్య పట్టాలుతప్పింది. ఈసంఘటన జరిగిన ప్రదేశం ఇక్కడికి 9 మైళ్ళ దూరంలోవున్నది. ఈప్రమాదంలోముగ్గురుప్రయాణీకులుగాయపడ్డట్లుఅనంతపురం స్టేషన్ మాస్టరు తెలియచేశారు

ఆర్. కె. నెహ్రూ యూరోప్ పర్యటన ఉద్దేశ్యం

బాన్, జులై 20

అంతర్జాతీయపరిస్థితిని, శాంతిస్థాపన మార్గాలను ప్రభుత్వ, పార్టీ నాయకులతో చర్చించడమే తాను ప్రస్తుతము చేస్తున్న యూరోప్ పర్యటన ఉద్దేశ్యమని విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ ఇక్కడొక ఇంటర్వ్యూలో చెప్పారు.

ప్రస్తుత పెకింగ్, మాస్కో మధ్య జరుగుతున్నపోరాటంపై వ్యాఖ్యానించడానికి శ్రీ ఆర్. కె. నెహ్రూ నిరాకరించారు.

త్వరపడండి! త్వరపడండి!!

గొప్ప తగ్గింపు అమ్మకం

10 శాతం నుంచి 25 శాతం వరకు

22-7-63 నుంచి ప్రారంభం

కొలది రోజులు మాత్రమే

బెనారస్, కంచి, బెంగుళూరు, ధర్మవరంపట్టు చీరలు, గద్వాల, వరయూరు, సేలం, మధుర, కోయంబత్తూరు

మొదలగు అన్ని విధముల చేనేత చీరలపై

బెజుగం వెంకయ్య

(B. Venkiah)

రాష్ట్రపతిరోడ్ - సికింద్రాబాద్

ఫోన్: 72848

17 వ వారం
బసంత్ హైదరాబాద్ సెంట్రల్ బోలారం
లలితం చిత్రజిత్ భిలిమ్స్ వారి
లవకుశ
నిర్మాత కీర్తి శేషులు పద్మశ్రీ ఎస్. వెంకటరెడ్డి, బి.విఠలయ్య, పి.యస్.రావు
ప్రతి రోజు 3 ఆటలు
2 గం. 6 గం. 9-45గం
85

నేటి రాత్రి
పక్షిరాజా వారి:
అగ్గి రాముడు
శా॥ యన్. టి. రామారావు, భానుమతి, రేలంగి, బాలసరస్వతి, ముక్కామల.
కర్తృకత్వం:
ఎస్. ఎం. శ్రీరాములునాయుడు
అలంకార్
నిజాంద్రాబాద్.
ఆటలు: 2-30, 6 00, 9-30.

23 వ వారం:
పుష్ప పిక్చర్స్ వారి:
తాజ్ మహల్
(ఈస్టుమన్ కలర్)

శా: వీనాకాయ్, ప్రదీప్ కుమార్, వీనా, రెహమాన్, జగదీప్, జీవన్, హెలెన్, పేనూరాము, బాబ్.
దర్శకత్వం: సంగీత:
ఎమ్. సాదిక్ రోషన్
లిరిక్స్: సాహిర్
ప్రభాత్- హైదరాబాద్
ఆటలు: 3-15, 6-30, 9-30
—విజయ పిక్చర్స్.

11 వ వారం
వాసు ఫిలిమ్స్ (మద్రాసు)
భరోసా

శా: గురుదత్, ఆషాపరేఖ్, మహమూద్, సుభాషిణి, ఓంప్రకాశ్.
దర్శకత్వం: సంగీతం:
కె. శంకర్. రవి.
రాయల్ - హైదరాబాద్
ఆటలు: 3-15, 6-15, 9-30.
—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

శ్రీ శోభకృత్ సం॥ శ్రావణ శు॥ పౌర్ణమి రా 12-50 పుష్యమి రా 12-25 ఉ వ 8-46 మొ: 10-20 వరకు
(శాలివాహనశకము: 30-4-1885)
21-7-1963 ఆది వారము
శ్రీ శోభకృత్ సం॥ శ్రావణ శు॥ విదియ రా 12-12 ఆశ్లేష రా 12-24 వ వ 1-12 మొ: 2-48 వరకు
(శాలివాహన శకము : 31-4-1885)
22-7-1963 సోమ వారము

" కారణములేక దాపలికను ప్రదర్శించు నెత్తి చక్కటి ధూమం బు నెగయునపుడ మరణ దశ యావహిల్లెడు మానవునకు జనక నృపయివి బ్రహ్మ సెప్పిన విధములు "

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక
ఫోన్ నెం. 35280
21 జూలై 1963
ఆది వారము

కమ్యూనిస్టు చైనా యుద్ధోన్మాదము

—(o)—

మాస్కోలో రష్యా చైనా కమ్యూనిస్టు పార్టీల మధ్య జరిగిన (జరుగుచున్న!) సిద్ధాంత విభేదాల చర్చలను గురించి అధికార పూర్వకమైన ప్రకటనలేవీ వెలువడలేదు. కాని మాస్కో సిద్ధాంత చర్చలు ప్రారంభమైన తరువాత రష్యా, చైనా కమ్యూనిస్టుపార్టీలపక్షాన విడివిడిగా రెండు మూడు ప్రకటనలు వెలువడినవి. పరోక్షముగా యీ ప్రకటనలు మాస్కోలో జరిగిన సిద్ధాంతచర్చల సరళిని ప్రతిబింబించినవని చెప్పవచ్చును. విడివిడిగా మాస్కో, పెకింగులనుండి వెలువడిన ప్రకటనల యందు ఒకరిమీద మరొకరు పరస్పరము దుమ్మెత్తిపోసుకొనుట తార స్థాయిని అందుకొన్నది. కమ్యూనిస్టు పదజాలములోని తిట్లలో పూర్తిగా అసహ్యమైన వాటిని గూడ ఉపయోగించుట జరిగినది; "ట్రాట్స్కీయిస్టు" అని ఒకరు నిందించినచో "రివిజనలిస్టు" లని, "రెనెగేడు" లని మరొకరు నిందించినారు. ఈ పరస్పర ధిక్కార తిరస్కారాలు యెట్లున్నప్పటికిని యిటీవల మాస్కోలో జరిగిన ఉభయ దేశాల కమ్యూనిస్టు పార్టీల సిద్ధాంత చర్చల వలన ఒక సత్యము మాత్రము మరింత బట్టబయలైనది; చైనా కమ్యూనిస్టుల యుద్ధోన్మాదము పరదాల నుండి బయటపడినది; కమ్యూనిస్టు కూటమి రాజ్యాలు గూడ చైనా కమ్యూనిస్టుల యుద్ధోన్మాదమును గుర్తించగలిగినవి.

కమ్యూనిస్టేతర దేశాలకు చైనా కమ్యూనిస్టుల యుద్ధోన్మాదము యింతకు క్రితమే స్పష్టమైనది; అనుభవమైనది. కమ్యూనిస్టు చైనా యుద్ధోన్మాదానికి యిటీవలి ఉదాహరణలు టిబెటులో జరిగిన సంఘటనలు, భారతదేశము మీద జరిగిన దురాక్రమణ. అయితే రష్యా నాయకత్వములోనున్న కమ్యూనిస్టు కూటమి కామరేడులు తమ చైనా "సోదరుల" యుద్ధోన్మాదాన్ని మొన్న మొన్నటివరకు గుర్తించలేక పోయినారు; బహుశః గుర్తించగలిగినా బహిరంగముగా ఒప్పుకొనలేకపోయినారు. భారతదేశపు స్నేహితుల మీద కమ్యూనిస్టుచైనా "సోదరులు" దురాక్రమణ జరిపినపుడు సోవియటు ప్రధాని మిస్టర్ కృశ్చేవ్ అన్న మాటలు మరచిపోరానివి; చైనా కమ్యూనిస్టులు యుద్ధానికి ప్రతికూలుని అందుచేత వారు దురాక్రమణ చేయరని ఆయన అన్నాడు. ఈ మాటలు చెప్పి అర్ధ సంవత్సరము గూడ పూర్తి కాలేదు; చైనా అణుయుద్ధము కొరకు ఉవ్విళ్ళూరుతున్నదని, యుద్ధము, విప్లవము ద్వారా ప్రపంచాన్ని శ్మశానముగా మార్చివేసి, శవాల కుప్పల మీద క్రొత్త సమాజాన్ని నిర్మించవలెనని చైనా కలలు కంటున్నదని తీవ్రమయిన పరిభాషలో మిస్టర్ కృశ్చేవ్ యిప్పుడు ప్రకటనలు చేయుచున్నాడు. కొంత ఆలస్యముగానయినా కమ్యూనిస్టు చైనా యుద్ధోన్మాదాన్ని గుర్తించినందుకు సోవియట్ ప్రధానిని అభినందించవలసి యున్నది. సకాలములో కమ్యూనిస్టు చైనా యుద్ధోన్మాదుల ప్రమాదాన్ని పసికట్టగలిగినందుకు ప్రపంచమును అభినందించక తప్పదు.

చైనా యుద్ధోన్మాదానికి కమ్యూనిస్టు కూటమి రాజ్యాలతోడ్పాటు లభ్యమయ్యెడి సూచనలు కనిపించడము లేదు. కమ్యూనిస్టు కూటమి రాజ్యాల సహకారము దొరుకనంత మాత్రాన చైనా యుద్ధోన్మాదము చల్లారిపోదు. పాకిస్తాన్ వంటి సైనిక నియంతృత్వ దేశాలు చైనా కమ్యూనిస్టు యుద్ధోన్మాదులకు అనుచరులుగా తయారగుచున్నవి. పాకిస్తాన్ విదేశాంగ మంత్రి జుల్ఫికర్ అలీ భుట్టో యిటీవల పాకిస్తాన్ జాతీయ శాసనసభలో చేసిన ప్రకటన చాలజాగ్రత్తగా గమనించదగినది; పాకిస్తాన్ మీద భారత దేశము దాడి జరిపినచో కమ్యూనిస్టుచైనా తమను ఆదుకొనగలదని యీ పాకిస్తానీ ప్రబుద్ధుడు ప్రకటించినాడు ఇది కేవలము పాశ్చాత్య రాజ్యాలను బెదరించడానికి కుత్సిత బుద్ధితో చేసిన ప్రకటన మాత్రమే కాదు; దీని వెనుక రహస్యముగా చాల చరిత్ర నడచినదని చెప్పవచ్చును. పాకిస్తాన్, కమ్యూనిస్టుచైనాల మధ్య రహస్యమైన ఒడంబడికలు కుదిరినవని చెప్పడానికి యింతకంటె బలమైనఆధారాలు కండబోవు. చైనా పాకిస్తాన్‌లకు నీతి నియమాలు అన్నవి లేవు; భారతదేశమును నాశనముచేయడానికి, మన దేశపు ప్రజాస్వామ్యాన్ని, ఆర్థిక అభివృద్ధిని ఛిన్నాభిన్నము చేయడానికి యీ రెండు నియంతృత్వదేశాలు యెంతకైనా తెగించగలవనుటలో సందేహము లేదు. పాకిస్తాన్, కమ్యూనిస్టు చైనాలు రెండుకలిసి మనదేశానికి చిక్కులు కల్పించగలవు. ఇంతవరకు విడివిడిగా యీ రెండు దేశాలను యెదుర్కొన్నాము; ఇకముందు యీ రెండు దేశాల దుష్టకూటమిని మనము యెదుర్కొనవలసి యుండగలదు. అందుచేత మనము మరింత మెలకువతో, అప్రమత్తతతో ఉండవలసి యున్నది.

— —

శివంపేటలో శ్రీ ఏకోన వింశతి రుద్రయాగం

మెదక్, జులై 20

స్వస్తి శ్రీ శోభకృత్ నామ సం॥ శ్రావణ శు॥ 1 ఆదివారం మొదలు బు॥ 30 సోమవారం (21-7-63 నుండి 19-8-63 వరకు) శివంపేటలో శ్రీ ఏకోనవింశతి రుద్రయాగ మహోత్సవము జరుగును ఆస్తిక మహాజనులందరూ పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి.

భారత దేశం: చైనా దురాక్రమణ

శ్రీ మాదల వీరభద్రరావు

ఆనాడు 1962 సంవత్సరం అక్టోబరు 20వ తేదీ మన పవిత్ర భారత భూమిపై చైనా పెద్ద పెట్టున సైనిక సమూహంతో, దురాక్రమణ చేసింది. ఉభయదేశాల చిరకాలమైత్రిని భగ్న పరిచింది. యుద్ధానికి భారత ప్రభుత్వం సిద్ధమైలేదు. ఐనాదేశరక్షణకు పూనుకొని అత్యవసర పరిస్థితి ఏర్పడినట్లు ప్రకటించింది. భారత మహాప్రజలెల్లరూ జాతీయైక్యతను ప్రదర్శించారు. అన్నిపార్టీలు భేదభావాలను విస్మరించినవి. సైనికులు శౌర్యస్థైర్యాలతో ముందుండిపోరాడారు. భారతదేశంయావత్తు ఒక్కటై చైనా సవాలును ఎదుర్కొంది.

మన మిత్ర రాజ్యాలన్నీ భారతదేశంయెడల అపారసానుభూతి, సహకారాలందజేసినవి, కొన్ని ప్రత్యక్షముగా సైనిక సహాయం చేయబూనినవి, ఏ కారణంచే తనతేనేమి చైనా యుద్ధ విరమణ చేసి, వెనక్కుతగ్గింది. మరల శాంతి, సంధివచనాలు ప్రవచించసాగింది.

కాని దేశ ప్రమాదకర పరిస్థితులు యింకాతీరిపోలేదు. గత ఆరేండ్లుగా చైనా-ఇండియాలమధ్య జరిగిన సరిహద్దు సంప్రదింపుల పరిణామం గమనిస్తే, ఏ నిముషానైనా యుద్ధం మళ్ళీ ప్రజ్వరిల్లవచ్చు. ఇదులకు భారత సైన్యం. ప్రజలు ఎల్లరూ సర్వసన్నద్ధులై యుండుట మొక్కటే మార్గం. మనదేశ స్వాతంత్ర్యం, దేశరక్షణలను, మన ఆత్మగౌరవాన్ని రక్షించుకోవలసిన గురుతర బాధ్యత మనందరిదీ. ఇరు చైనా కుతంత్రాలకు, సంధిమాటలకు మోసపోయే స్థితిలో లేదు భారతప్రజ.

ఈ వ్యాసావళిలో భారతదేశంపై చైనా జరిపిన దురాక్రమణను గూర్చి దాని పూర్వాపరాలను సంక్షిప్తంగా వివరిస్తాను.

చిరకాల మైత్రీ సంబంధాలు

హిమాలయ ప్రాంతం భారతీయులకు పరమపవిత్రమైన పుణ్యభూమి. ప్రయాణం అత్యంత ప్రమాదభరితమైనా, కైలాస్ గిరి యాత్రికి చేసి, బదరీనారాయణ సందర్శించి, తరించుదామని, అనాదినుంచీ తీర్థయాత్రికులు రావటంచూస్తున్నాము. ఉత్తరఖండ్‌లోని బదరీనాథ్ కేదారనాథ్, గంగోత్రి, యమునోత్రి, కైలాస శిఖరం. మానస సరోవరం మున్నగునవన్నీ ప్రాచీన కాలంనుండీ గూడా గొప్ప తీర్థయాత్రా స్థలాలుగా ప్రసిద్ధిచెందినవి. ప్రకృతి సౌందర్య శోభతో కళకళ లాడేది కాశ్మీరము. జమ్మూ-కాశ్మీరు రాష్ట్రంలోనే లఢక్ వుంది, అస్సాంలోని బ్రహ్మపుత్రాలోయ, సట్లెజ్ నది పుట్టుక, ప్రక్కనేవున్న ఈశాన్య సరిహద్దు ప్రాంతం, హిమాలయ పర్వతపంక్తులు భారతావనికి పెట్టనికోట గోడలవలే వుండేవి, నేడీ ప్రాంతం చైనా సైనిక సంఘర్షణలకు నిలయమైనవి. కాని గత 2 వేల సంవత్సరాలుగా మనకు చైనాతో పరస్పర మైత్రి వుంది. ఉభయ దేశాలమధ్య వేలమైళ్ళ పొడవునవున్న సరిహద్దులు చిరకాలముగా విజ్ఞాన పారంగతులు విద్యార్థులు, యాత్రికులు, వర్తకులు వచ్చిపోయ్యేవారికి ద్వారాలై యున్నవి.

బౌద్ధధర్మం, మనలను సన్నిహితులను చేయడానికి కారణ భూతమైంది. చైనా పండితుడైన ఫాహియాన్, హ్యూవాన్ త్సాంగ్‌లు మనదేశానికి వచ్చి, వివిధ ప్రాంతాలు పర్యటించారు. ఇలానే కుమారజీవ, ధర్మక్షేమ, పరమార్థమున్నగు బౌద్ధమత ప్రచారకులు మన దేశమునుండి వెళ్ళి చైనాలో బౌద్ధ ప్రచారంగావించారు. పురాతనకాలంనుండీ మనదేశంలోని సాంచి, సారనాథ్, గయ మొదలైనవి ఆగ్నేయేషియా బౌద్ధులందరికీ పుణ్యస్థలాలుగా విలసిల్లుతున్నవి.

1911 సం॥ లో చైంకేషేక్ అధ్యక్షులుగా చైనారిపబ్లిక్ ఏర్పడింది మనదేశంలో జాతీయ స్వాతంత్ర్యోద్యమం అభివృద్ధి అవుతున్న కాలమది. 1924 సం॥ లో విశ్వకవి రవీంద్రుడు చైనా పర్యటించివచ్చి శాంతినికేతనములో, ఆ స్మృతి చిహ్నంగా చైనా మందిరం నెలకొల్పారు.

జపాను సామ్రాజ్యవాదులు చైనాపై దాడి చేసినపుడు, మన జాతీయ కాంగ్రెస్ డాక్టరు అతల్ నాయకత్వాన ఒక వైద్య దళాన్ని పంపి, చైనా విప్లవంపట్ల మనకున్న అభిమానాన్ని వ్యక్తపరిచింది. బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకముగా, స్వాతంత్ర్యంకోసం పోరాడుతున్న భారతజాతీయోద్యమనాయకుడు జవహర్లాల్ నెహ్రూ స్వయంగా ఆకాలములో చైనాను సందర్శించారు. ఇండియాలో చైనా ప్రజాపుద్యమాన్ని బలపరుస్తూ అసంఖ్యాక సభా సమావేశాలు జరిపారు. ఇందుకు కృతజ్ఞతలెల్పుతూ, మావో, చూ టేలు నెహ్రూకు కృతజ్ఞతాపూర్వక అభినందన లేఖలు వ్రాశారు.

మావో లేఖ

"ప్రియ మిత్రమా!

జపాన్ సామ్రాజ్య వాదులతో పోరాడుతున్న చైనా ప్రజలను ప్రోత్సహిస్తూ అభినందిస్తూ భారత జాతీయ కాంగ్రెస్ పంపిన సందేశానికి మేమెంతో కృతజ్ఞులం. పోరాటములో గాయపడిన చైనా ప్రజలను ఆదుకొనడానికి భారతజాతీయ కాంగ్రెస్ డా॥ అతల్ నాయకత్వాన పంపిన భారతీయ వైద్య దళానికి స్వాగత మిచ్చే సదవకాశం మాకులభించింది. అందుకు మేమెంతో మీకు కృతజ్ఞులం. భారతీయ వైద్య దళ సభ్యులు యిప్పటికిప్పుడే తమ కర్తవ్యాన్ని నెరవేర్చుతున్నారు. మా అష్టమ దళ సైనిక పటాలంలోని సభ్యులందరు, భారత వైద్యదళసభ్యులకు హృదయపూర్వక స్వాగతమిస్తున్నారు. భారతీయ వైద్యులు గాయపడినసైనికులకు చికిత్స చేస్తూ మాతోపాటు ఎన్నోకష్టాలుపడుతున్నారు. వారి కృషి, వారిఉత్సాహం మా సైనికులకు ధైర్యస్థయిర్యాలు కలిగిస్తున్నది. మాకు వైద్య సహాయం కావించినందుకు, మందులనే గాక, తదితర వస్తువులను సైతం అందజేసి తోడ్పడినందుకు మహత్తరమైన భారత ప్రజలకు, జాతీయ కాంగ్రెసు మా హృదయపూర్వకంగా మరొకసారి కృతజ్ఞతను తెలియపరుచుకొంటున్నాము. జపాన్ సామ్రాజ్యవాదులను తరిమివేయడంలో మీరు ఇక ముందు కూడా యిదే విధంగా "మమ్మల్ని ఆదుకుంటారని" ఆశిస్తున్నారు.

[1959 మే 29 వ తేదీన, మావో శ్రీ నెహ్రూకు వ్రాసిన లేఖ]

1937 సం॥ లో చూపే "సైనిక కేంద్రం"నుంచి వ్రాసిన ఒక లేఖలో నెహ్రూను మనసారా అభినందిస్తూ, తమ యుద్ధప్రయత్నాలను బలపరుస్తూ వివిధ నగరాలలో బహిరంగ సభలు ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెల్పారు.

ఆరోజుల్లో నెహ్రూను "చైనా కుగొప్ప ఖిత్రుడు" అని చైనా విప్లవకారులు పొగిడారు. మన జాతీయోద్యమంనుండివుత్సాహోద్రేకాలు పొందామన్నారు.

ద్వితీయయుద్ధానంతరం, చైనాలో అంతర్యుద్ధం చెలరేగింది. చయాంగ్ షేకు ప్రభుత్వం పడిపోయింది. మావో అధ్యక్షులుగా చైనాలో ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. అప్పటికే భారతదేశం లోగూడా బ్రిటిష్ సామ్రాజ్యవాదులనుండి కాంగ్రెస్ రాజ్యాధికారాన్ని హస్తగతం చేసుకొంది. నెహ్రూప్రధానిగా భారత రిపబ్లిక్ ఏర్పడింది.

ప్రాచీనమూగా వస్తున్న సాంస్కృతిక సంబంధాలను ఇండియా యింకా పెంపొందించుకోటానికి ప్రయత్నించింది. నూతనముగా ఏర్పడిన ప్రజా చైనా ప్రభుత్వాన్ని వెంటనే గుర్తించింది. ప్రపంచ శాంతికి ఇండియా-చైనాల సంబంధాలు ఎంతో అవసరమని భారత జాతీయ నాయకులు గుర్తించారు. మిత్రరాజ్య సమితిలో చైనాకు స్థానమివ్వాలని, భారత రిపబ్లిక్ ప్రతినిధులు పదేపదే వాదిస్తూ వచ్చారు.

చైనాలో భారతరాయబారులుగా శ్రీ పణిక్కర్, రాఘవన్ గార్లు; గాంధీ తత్వవేత్తలైన పండిట్ సుందర్‌లాల్, జె.సి. కుమారప్పగార్లు; ఆర్థిక శాస్త్రజ్ఞులైన కె. టి. షా; విద్యావేత్తలు, కళాకారులు రాజకీయ నాయకులు, చైనాదేశంలో పర్యటించి మనఉభయ రాజ్యాలమధ్య సుహృద్భావాన్ని ఇనుమడింప చేశారు.

క్రమేణా టిబెట్‌లో చైనా తన రాజ్యాధికారాన్ని విస్తరింపచేసుకొంది. పూర్వ ఒడంబడికలను తోసిపుచ్చింది చైనా తన మనుగడకే మొప్పం తలపెట్టారని తలచి దలైలామా తన సహచరులతో టిబెట్‌నుండి పారివచ్చి. ఇండియాలో ఆశ్రయం పొందారు. చైనానాయకుల కోపమునకిది కారణము గావచ్చు.

1954 సం॥ లో టిబెట్ విషయంలో ఇండియా-చైనాలమధ్య ఒకఒప్పందం జరిగింది. టిబెట్‌లో చైనాయొక్క సార్వభౌమాధికారాన్ని ఇండియా ప్రభుత్వం అంగీకరించింది. అప్పుడే హెచ్ ఎన్ చైనా ప్రధానిగా ఢిల్లీకి వచ్చాడు. ఉభయ ప్రధానులు ప్రధానంగా పంచసూత్రాలను రూపొందించారు. అవే తర్వాత "చరిత్రాత్మకమైన "పంచశీలగా" ప్రసిద్ధికెక్కినవి.

"పంచశీల"

1. ఉభయదేశాల ప్రాంతీయ సమైక్యతను, సర్వసత్తాక ప్రతిపత్తిని పరస్పరం గౌరవించుకొనుట;

2. పరస్పరం దురాక్రమణకు ఒడిగట్టకుండటం;

(ఎడవ కాలం చూడుడు)

నిజామాబాద్

బీడీ కార్మికులకు న్యాయమైన కూలీలు ఇవ్వాలి

(గోలకొండపత్రిక విలేఖరి)

నిజామాబాద్, జులై 20

నిజామాబాద్ బీడీ మజ్దూర్ సంఘ జిల్లా నాయకులు శ్రీయుతులు కె. అనంతరెడ్డి, ఎ. సీతారాంలు బీడీ ఫ్యాక్టరీ యజమానులకు విజ్ఞప్తి చేస్తూ ఇలా పేర్కొన్నారు:

ముఖ్యంగా గత రెండు సంవత్సరములనుండి లాభాలు పొందుతుకూడా కార్మికులకు మాత్రం న్యాయమైనంత కూలీలు ఇవ్వటంలేదని ప్రస్తుతము వెయ్యి ఒక్కంటికి రు. 1-36 నయాపైసలు. పట్టణాల ప్రాంతములలో, 1-25 న. పై. పల్లెప్రాంతములందు ఇస్తూఉన్నారు.

నేటి జీవనప్రమాణానికి పై కూలీ డబ్బులు సరిపోవనీ, ఆహారధాన్యములు, అవసరవస్తువుల ధరలు అనుదినం పెరుగుచున్నదృష్ట్యా కనీసము వెయ్యి వక్కంటికి రు.2-25 పట్టణాలయందు, 1-13 పల్లెటూళ్లయందు, రు. 2-13 కూలీలు ఇవ్వవలయుననీ, డిమాండు నోటీసులు యజమానులకు ఇస్తూ 15 దినములలో కార్మికుల విజ్ఞప్తిని సానుభూతిలో పరిశీలించి న్యాయము చేకూర్చగలరని విజ్ఞప్తి జేస్తున్నారు.

లైన్‌క్లబ్

ప్రారంభోత్సవము

నిజామాబాద్‌లో ఈ మధ్య లైన్ క్లబు స్థాపనకొరకు హైద్రాబాదు లైన్‌క్లబ్ కృషి చేసి ఏర్పాటుచేయటము జరిగినది. ఈ నెల 21 వ తేదీ స్థానిక టౌన్‌హాలులో మధ్యాహ్నము 12 గంటలకు అస్వన్ సెక్రటరీ శ్రీ యన్. యన్. పండోలి క్లబ్ ప్రారంభోత్సవము చేయగలరు.

మల్టిపర్పస్ విద్యార్థుల క్రీడా సంఘము ఎన్నికలు జరిగినవి. ఈ క్రింది వారు ఎన్నుకోబడినారు. అధ్యక్షులు శ్రీ ముత్తన్న, కార్యదర్శి శ్రీప్రతాపరెడ్డి, ఉపకార్యదర్శి శ్రీ శార్దూల్ సింగ్, గేమ్సు కార్యదర్శి శ్రీ గంగాశాం.

....

ఈమధ్య ధర్మారం గ్రామములో రెండు గ్రూపులమధ్య పోట్లాట జరిగి కొందరికి గాయాలు తగిలినందువలన నిజామాబాదు జైలు ఆస్పత్రిలో చేరగ్రుడినారు.

ఇండియా-జోర్డాన్ వాణిజ్య ఒప్పందం

న్యూఢిల్లీ, జూలై 20

ఇండియా, జోర్డాన్ దేశాల మధ్య వాణిజ్యం, ఆర్థిక సంబంధాలు పెంపొందింపచేయడానికి; మరింత దృఢ పరచడానికి గాను కుదిరిన ఒప్పందంపై ఇక్కడ సంతకాలు జరిగాయి.

జోర్డాన్ తరపున భారత దేశంలో జోర్డాన్ రాయబారి శ్రీ అబ్దుల్లా సలాహ్, కేంద్ర ప్రభుత్వ వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వ శాఖకు చెందిన అంతర్జాతీయ వాణిజ్య శాఖ కార్యదర్శి శ్రీ డి. ఎస్. జోషి భారతదేశం తరపున ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం 1964 డిసెంబరు 31 వ తేదీ వరకు అమలులో ఉంటుంది; అటు తర్వాత ఏ యేడాదికి ఆ యేడాది పునరుద్ధరించుకోవచ్చును.

ఇండియానుంచి జోర్డాన్‌కు గుగుమతి అయ్యే సరుకులలో తేయాకు, ఇంజనీరింగు సామానులు, ఎలెక్ట్రికల్ సామానులు, వస్త్రాలు, జనపనార వస్తువులు ముఖ్యమైనవి. జోర్డాన్ నుంచి మనకు ప్రధానముగా రాక్ ఫాస్ఫేట్ దిగుమతి అవుతోంది.

— —

హోం మంత్రి శాస్త్రితో బ్రహ్మయ్య, వి. బి. రాజు మంతనాలు

న్యూఢిల్లీ, జూలై 20

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, శ్రీ వి. బి. రాజు నిన్న హోంమంత్రి శ్రీ లాల్ బహద్దూర్ శాస్త్రిని కలుసుకున్నారు.

ఒక బయట ప్రాంతం వ్యక్తిని రిటర్నింగ్ ఆఫీసరుగా నియామక పట్ల శ్రీ బ్రహ్మయ్య వ్యతిరేకంగా ఉన్నందున ఎన్నికలు ప్రస్తుతం నిలుపదల చేయబడినవి. వారు సంస్థాగతమైన ఎన్నికల సమస్యపై చర్చించినట్లు తెలుస్తున్నది.

ఈ నెల ఆరంభంలో ఏ. పి. సి. సి. కార్యవర్గం ఎన్నికలను ఆగస్టు 18,19,20 నాటికి వాయిదావేసింది.

ఏ. ఐ. సి. సి. శ్రీ తులసీదాస్ జాదవ్‌ను రిటర్నింగ్ ఆఫీసర్‌గా నియామకం చేసింది.

శ్రీ జాదవ్ కూడా హోంమంత్రిని నిన్న కలుసుకొన్నారు.

నిర్బంధ పొదుపు పథకం సామాన్యునిపై అశనిపాతం: వినోబాభావే నిశిత విమర్శ

వారణాసి, జులై 20

నిర్బంధ పొదుపు పథకం అశనిపాతం వంటిదని ముఖ్యంగా స్వల్ప మధ్యరకం ఆదాయ వర్గాలపై దాని ప్రభావం మిక్కుటంగా ఉంటుందని ఆచార్య వినోబాభావే ఇక్కడ ప్రకటించారు.

ఒకవైపు మిన్నంటే ధరలు మరోవైపు ఈ నిర్బంధ పొదుపు పీడిత ప్రజలకు గోరుచుట్టు పై రోకలి పోటు వంటిదని వినోబా వెల్లడించారు.

"భూదాన్ యజ్ఞ" అను ఒక హిందీ పత్రికలో వినోబా వ్రాసిన వ్యాసంలో పై విధంగా పేర్కొన్నారు.

125 రూపాయలు నెల జీతం సంపాదించే మధ్య తరగతి వ్యక్తి సరాసరి ఐదుమంది సభ్యులగల కుటుంబాన్ని పోషించడమే కాకుండా, పిల్లలకు విద్యా బోధన సౌర్యం కలిగించడం ఆరోగ్య విషయంపట్ల శ్రద్ధ వహించడంవంటి పనులు చూడవలసి ఉంటుంది. నెల ఒక్కంటికి తలసరి 25 రూపాయలు అవుతుంది.

ఇంత తక్కువ ఆదాయంలోకూడా ఇంకా పొదుపు చేయాలని బలవంతం చేస్తే మనం ఏమి చెప్పగలం? అటూ ఆయన ప్రశ్నించారు.

—....

(ఐదవ కాలం తర్వాయి)

3. సమానత్వం, ఉమ్మడి ప్రయోజనాలకోసం కృషిచేయటం;

4. ఒకరి ఆంతరంగిక వ్యవహారాల్లో మరొకరు జోక్యం కల్గించుకొనకుండటం;

5. శాంతియుత సహజీవనం నెరపటము; "ఈ పంచశీల సూత్రాలను అమలుజరిపినట్లయితే, దేశాలమధ్యనే గాక, అంతర్జాతీయ సంబంధాలను గూడా సామరస్యంగా పరిష్కరించడానికి, శాంతికి ప్రధాన పునాదిఅవుతుందని నమ్ముతున్నాం" అని ప్రకటించారు. లోకం హర్షించింది.

నిజంగా ఇవెంతటి అమూల్య ఆశయాలు! ఇవి దేశం యొక్క సార్వభౌమాధికారాన్ని; ప్రాదేశిక సమగ్రతను అంగీకరించి, దురాక్రమణవాంఛ లేకుండా, స్నేహపూర్వాత్మత్వాలతో, శాంతియుత సహజీవనంతో కలిసిమెలిసి వుండటానికి అవకాశాలు కల్గిస్తవి. ఇవి ప్రపంచంలో నేడున్న స్పర్ధలను తొలగించి శాంతి వాతావరణాన్ని నెలకొల్పటానికి చాలా సహకారి అవుతవి.

ఈ పంచశీల సూత్రాల ప్రాతిపదికపైనే తర్వాత "బాండుగ్" మహాసభ జరిగింది. ఆశియా, ఆఫ్రికా రాజ్యాల అధినేతలు సమావేశమై చర్చించి వీటి నంగీకరించారు. ప్రపంచంలో సగభాగం జనాభాగలిగిన ప్రజలు సమైక్యంగావుంటే ఇక పరస్పర సంఘర్షణలకు తావెక్కడున్నది?

చైనాతో 1954 ఏప్రిల్ 29 వ తేదీన "పంచశీల" ఒడంబడిక కుదుర్చుకున్నామోలేదో ఆ యేడే జులై 17వ తేదీనుంచే సరిహద్దు తగాదాను గూర్చి, చైనా నిరసన తెల్పటం ప్రారంభించింది. చైనాతో వచ్చిన నేటి తగాదా అకస్మాత్తుగా యివ్వాళ్ళే వచ్చిందిగాదనీ, 1951 సం॥ నుంచి టిబెట్‌లోకి చైనా సైన్యాలు రావటం మొదలిడినప్పటినుండీ ఏదో రూపంలో మనలనీ సమస్యల ఎదుర్కొంటున్నదేనని నెహ్రూ పార్లమెంటులో విశదీకరించారు.

తమ దేశభద్రతను దృష్టిలో వుంచుకొని రాజ్యాలు, దేశాలు సంఘాలు చేసుకొంటున్నవి. ఆ దేశాల స్వకీయ ప్రయోజనాలకు వైరుధ్యాలు వచ్చినప్పుడల్లా సంఘర్షణలు, యుద్ధాలు సంభవిస్తున్నవి.

వాస్తవానికి మనపంచశీల కూడా మిత్రరాజ్య సమితి నిర్దేశించిన మూల సూత్రాల లాంటివే. ఐతే ఆచరణలో జరుగుతున్న దేమిటి? డల్లెస్ యెన్ని మిలటరీ సంఘాలు చేసుకున్నాడు? సీటో, నాటో ఒడంబడికల అంతరార్థమేమిటి? కొరియా, వియ్నాం, ఇండోచైనా, కాంగో, ఈజిప్టు, క్యూబా మున్నగు దేశాలలో జరిగిన పరిణామయిన యుద్ధాలను యెంతవరకు ఆపగలిగినవి? వీటిని ఆపటానికి మిత్రరాజ్యసమితి, సకారంలో సమర్థవంతముగా, నిష్పాక్షికంగా వ్యవహరిస్తున్నదా? ఇవి తీవ్రంగా ఆలోచించవలసిన విషయాలు.

ఇప్పటికి 30 ఏండ్ల క్రితమే పారిస్ నగరంలో 61 దేశాలవారు సమావేశమై చక్కనిసంధి చేసుకున్నారు. దానిలో "అంతర్జాతీయ సమస్యల పరిష్కారానికి యుద్ధం యెంతమాత్రం మార్గం కారాదని" నిర్ణయించుకొన్నారు, ఇదే "కెల్లాంగ్ బ్రియాంగ్ సంధి" అంటూ ప్రసిద్ధికెక్కింది. యిది జాతీయ పాలసీగావుండాలని అందరూ ఆనాడు అంగీకరించారు.

కాని రష్యా, రుమేనియా, లిస్తోనియా, లాట్వియా, పోలండు, టర్కీ, పర్షియాలు "నిరాక్రమణసంధి" చేసుచేసుకొన్నవి. హిట్లరు పోలండుతో సంధిచేసుకున్నాడు. తర్వాత మరికొన్నాళ్ళకు హిట్లరు, స్టాలిన్‌లు పోలాండ్ విషయములో సంధిచేసుకున్నారు. ద్వితీయ ప్రపంచ సంగ్రామం వచ్చింది. రష్యా, అమెరికా, బ్రిటన్ అగ్రరాజ్యాలు ఒడంబడిక కుదుర్చుకొన్నవి ఇవన్నీ "ఉమ్మనిషేమం కోసం" చేసుకున్న సంధులండి నామకరణం చేశారు. వీటిని పరికించిన నెహ్రూ తన "ప్రపంచ చరిత్రలో" పరిహసిస్తూ (ఒకదిక్కుతోగానికి పై పై ఉపశమన వైద్యాలు చేసినట్లు) అన్నాడు.

మన పంచశీల సూత్రాలను గాని, బాండుంగ్ సమాలోచనలను గాని యిలానే పరిహసిస్తున్న వారుకూడా కొందరు లేకపోలేదు.

ఎవరేమనుకున్నా, మనకు నాన్నా, మనకు స్వాతంత్ర్యం సిద్ధించినప్పటినుంచి భారతప్రభుత్వం శాంతి విధానాన్ని అనుసరిస్తూ వచ్చింది. 1950 సంవత్సరంలోనే లియాకత్ అలీఖాన్‌తో జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలలో ఇండియా- పాకిస్తాన్‌లు "నిర్బంధ ప్రకటన" చేద్దామని నెహ్రూ సూచించారు. ఈ విధంగానే ఏ సరిహద్దు సంఘర్షణలు లేకుండా "పంచశీల" సూత్రాలతో చైనాతో సంధి ప్రకటన జరిగింది. ఉన్నత ఆశయాలతో మంచి నైతిక విలువలుగల ఒడంబడికలు చేసుకుంటే సమస్యలు శాంతియుతంగా పరిష్కార మౌతుంటాయని నెహ్రూ పండితు

జగత్ప్రఖ్యాతినందిన

శతమూలికాదిలేహ్యము

లోహభస్మపిందూరము 40 రోజులకు, రు/20-

మహాపొడ, సుఖవ్యాధులచే కలుగు బద్ధి మధ్యలు మాన్పి రక్తము శుభ్రపరచి, బలము, నరములపటుత్వము, పుష్టి కలిగించును. స్త్రీలఋతుబాధలు, సెప్టిసెమియా సంతానము మాన్పి సంతానము కలిగించును.

శాస్త్రీయమైన ఆయుర్వేదౌషధములు లభించును

శ్రీ భుజంగరాయ వైద్యశాల
తాళ్లరేవు (పోస్టు) తూర్పుగోదావరి జిల్లా.

ఇండియన్ ఏర్‌లైన్స్ కార్పొరేషన్, బేగంపేట

ప్లాంట్ మరియు పరికరముల అమ్మకం

దరఖాస్తులపై పొందగలిగినట్టి పూర్తి జాబితాలోగల బ్యాటరీ చార్జింగ్ సెట్, జనరేటర్ సెట్స్, కంప్రెసర్స్, ఎలక్ట్రికల్ మోటార్స్ హైడ్రాలిక్ జాక్స్, పెట్రోల్ ఇంజన్లు లేత్ మరియు ఇతర ప్లాంట్ మరియు మిషనరీల అమ్మకమునకు 12-8-1963 సా॥ 4-00 గం. లోపు అందునట్లు సీలు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్ ఫారములు రు. 2/- చెల్లించిన సీనియర్ అడ్మిన్స్ ఆఫీసర్‌నుండి పని రోజులలో ఉ॥ 10-00 నుండి సా॥ 3-00 గం. మధ్యన పొందవచ్చును. వస్తువులను పైన పేర్కొనబడిన ప్రకారం పనిరోజులలో ఆఫీసు వేళలయందు తనిఖీ చేసుకోవచ్చును.

ఇతర వివరములను సీనియర్ స్టోర్స్ మరియు సప్లయిస్ ఆఫీసర్, ఇండియన్ ఏర్‌లైన్స్ కార్పొరేషన్ కార్యాలయముతో సంప్రదించవచ్చును.

సెంట్రల్ రైల్వే

టెండర్ నోటీసు

డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్) సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్‌వారు దిగువ పనికి 27-7-1963 మధ్యాహ్నం 12-00 గం. వరకు అందునట్లు సీల్డు టెండర్లు కోరుచున్నారు.

పని పేరు	పనియొక్క అంచనా విలువ	చెల్లించ వలసిన డిపాజిట్ సైకం
కాజీపేట-విజయవాడ సెక్షన్‌లో వరంగల్ స్టేషన్ సమీపములో కిలోమీటర్లు 333-334 (మైలు 207/14-15) వద్ద అండర్ బ్రిడ్జి రోడ్ నిర్మాణం.	రు. 86,652/-	రు. 2,200/-

ఇతర వివరములు, టెండర్ ఫారములు రు. 2/- ఖరీదు చెల్లించి డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్ బ్రాంచి) నుండి పోస్టుద్వారా 12-7-1963 మధ్యాహ్నం 12-0 గం. వరకు వ్యక్తిగతంగా 26-7-1963 మధ్యాహ్నం 12-0 గం. వరకు పొందవచ్చును.

12 వ సంయుక్త వారం!

ప్రణయంలో తగిన జంటలు:-

హర్‌నాథ్ + వాసంతి
చలమ్ + గిరిజ.

మరుపురాని అనుభూతుల నందించి యున్నారు.

అనూరూపా వారి:

అనురాగం

(తెలుగు సాంఘిక చిత్రం)

దర్శకత్వం: రామినీడు. సంగీతం: పెండ్యాల.

తా: భానుమతి, జి. వరలక్ష్మి, గుమ్మడి, రేలంగి, రమణారెడ్డి, ఎస్. జానకి, గిరిజ, వాసంతి మొ॥

సాగర్ హైదరాబాద్ — ప్యారడైజ్ సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

—వాణి విడుదల.

మెసర్స్ కల్పసూర్యనారాయణ ఇస్టేట్స్ గంజ్ అండ్ కమిషన్ ఏజంటు

నెం. 41412 (42262)

హైదరాబాద్, జులై 19

(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలోలు)	రూపాయలు
పాలకులబియ్యం	55-00 57-00
గుజ్జలు	58-00 60-00
19 నెంబర్లు	59-00 61-00
దొడ్డ బియ్యం	49-00 51-00
బసంగి	50-00 52-00
నానకరాములు	56-00 59-00
బంగారుతీగెలు	67-00 69-00
గొట్టెబియ్యం	44-00 49-00
24 నెంబర్లు	67-00 69-00
ఎస్.కె.కె. బియ్యం	66 00 68-00
కొత్తసాంబర్లు	64-00 74-00
పాతసాంబర్లు	68-00 78-00
కుసుమబియ్యం	59-00 60-00
వచ్చన్నలు	35-00 37-50
చట్టిబొన్నలు	32-00 36-50
తెల్లబొన్నలు	40-00 46-00
పసుపు	140-00 145-00
కందులుపెద్దవి	65-00 67-00
కందులుచిన్నవి	52-00 60-00
మినుములు	59-00 67-50
సెనగలు	45-00 47-00
పెసలు	34-00 45-00
ఉలవలు	30-50 31-00
తెల్లం	90-00 98-00
మిరపకాయలు	220-00 295-00
చింతపండు	40-00 60-00
వుల్లిగడ్డ	19-00 27-00
యెల్లిగడ్డ	80-00 85-00
తెల్లనువ్వులు	8 9-00 100-00
ఆముదాలు	55-00 58-00
ధనియాలు	60-00 75-00
కుసుమలు	45-00 47-00
ఇలాసిపల్కు పెద్దది	104-00 107-00
ఇలాసిపల్కు సం॥18	72-00 82-00
బన్సిగోధుమలు	51-00 65-00
శర్బతిగోధుమలు	50-00 56-00
కందిపప్పు పెద్దది	86-00 89-00
కందిపప్పు చిన్నది	77-00 81-00
సెనగపప్పు	55-00 56-50
మినుపపప్పు	90-00 95-00
పెసరపప్పు	59-00 65-00
పల్కు నూనె 10కిలో	18-00
కల్నిపిండి	25-75 26-00
ప్రతి గింజలు	34-00 38-00

మందుల పరిశ్రమను జాతీయంచేసే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదు: డి. ఎస్. రాజు వెల్లడి

రాజమండ్రి, జులై 20

దేశంలోని మందుల పరిశ్రమను జాతీయం చేయడానికి భారీ మొత్తం డబ్బు ఖర్చు అయ్యే కారణాన, ప్రభుత్వానికి అట్టి ఉద్దేశ్యం లేదనీ, ప్రస్తుతానికి ఆరోగ్య డిప్యూటీ మంత్రి డాక్టర్ డి. ఎస్. రాజు ఇక్కడ చెప్పారు.

15 నుండి 16 కోట్ల రూపాయల మేరకు విలువగల 20 శాతం మందులను దిగుమతి చేసుకుంటున్నట్లు ఆయన విలేఖరులకు తెలిపాడు.

కత్తి అన్నది అన్ని స్థాయిలలోనూ ఉత్పత్తి, పంపిణీ, మరియు చిల్లర విక్రయాలలో-జరుగుతూ నేడున్నదన్నారు.

క్రీడాకారులకు రైల్వే ఛార్జీలలో రాయితీ

న్యూఢిల్లీ, జులై 20

పరిగణన పొందిన అఖిల భారత క్రీడాసంఘాలు నిర్వహించే జాతీయ ఛాంపియన్ షిప్ పోటీలలో పాల్గొనే ఆటగాళ్ళకు రైలు ప్రయాణాల రాయితీ ఛార్జీల పథకాన్ని వునః ప్రవేశ పెట్టాలని రైల్వేబోర్డు నిర్ణయించింది, దేశంలో క్రీడారంగాన్ని ప్రోత్సహించేందుకు యీ చర్య తీసుకోబడింది.

హాకీ, క్రికెట్, ఈత, వాటర్‌పోలో పరుగు మొదలైన పోటీలు, వాలీబాల్, బాడ్మింటన్, కుస్తీపట్లు, టెన్నిస్ టేబిల్ టెనిస్ బాస్కెట్ బాల్ కబాడీబరువుఎత్తడం ఉత్తమశరీరదార్ఢ్య పోటీ, వ్యాయామ క్రీడలు, పోలో, మల్లయుద్ధం, సైకిలు పోటీ, గోల్ఫ్, రైఫిల్ షూటింగ్—యీ మొదలైన ఆటలు పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు రాయితీరైల్వేఛార్జీల పథకాన్ని తిరిగి ప్రవేశ పెట్టారు.

జాతీయ అత్యవసర పరిస్థితి కారణముగా రైల్వేల ఆదాయాన్ని పెంపొందించు కోవలసిన అవసరం దృష్ట్యాయూ, రైల్వేలలో రద్దీ తగ్గించ వలసిన అవసరం దృష్ట్యాయూ రైల్వే బోర్డు 1963 జనవరి 1వ తేదీన కొన్ని రాయితీలను రద్దుచేసింది.

ఆరు బయలు జైలు ఖైదీల కృషి

నాగార్జునసాగరు కాలువ ప్రవర్తం పని వివరాలు

హైదరాబాద్, జులై 20

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి గత ఏప్రిల్ 2వ వారం లో ప్రారంభించిన నాగార్జునసాగర్ ఆరు బయలు చెరసాల శీఘ్రగతిని అభివృద్ధి చెందుతున్నది. హైదరాబాదు-విజయవాడ జాతీయ రహదారిపైన మునగాలకు 6 మైళ్ళదూరంలో వున్న బేతవోలు గ్రామం దాపులలో ఈ క్యాంపు జైలు ఏర్పాటు చేయబడినది. జైలు ఆవరణలోకి అడుగుపెట్టిన వ్యక్తికి అక్కడి ఖైదీలు సిబ్బంది గ్రామీణ భారతదేశ పునర్నిర్మాణానికై జరిగే కృషిలో తమవంతు బాధ్యతను నిర్విరామంగా నిర్వహించాలన్న ఉత్సాహం, దేశభక్తి మూర్తీభవించినట్లు గోచరిస్తుంది.

ప్రస్తుత సమయంలో 70 మంది ఖైదీలు ఉన్నారు. దీనికిచుట్టూగోడలంటూ లేవు. నాగార్జునసాగరు కాలువలో ఒకటన్నరమేర ప్రత్యేకం పనిని ఆరు బయలుజైలు ఖైదీలు అమలుకు తీసుకున్నారు. ఈ ప్రత్యేకం పనికి రూ 10 లక్షలు ఖర్చు అవుతుందని అంచనా వేయబడినది. ఇది మూడేండ్లలో పూర్తిఅవుతుంది. 15 ప్రయోగ పూర్వక కందకాలు ప్రత్యేపని చురుకుగా సాగుతున్నది. ఈ పని చేయుటకు నియమితులైన 5 వందలమంది ఖైదీలు తమకు తేటాయించిన పనిని పూర్తిచేయుటకయి కృషిచేస్తున్నారు.

కాలువ తవ్వకం పనిచేసే సమయములో ఖైదీలు 10 మందిగల 5 వర్గాలుగా చీలి వర్గనాయకుని క్రింద పని చేస్తున్నారు. ఈ వర్గాలకు ఖైదీలే ఈ క్రింది పేర్లను పెట్టుకొన్నారు. వాటి పేర్లుయివి: టైగర్సు గ్రూపు, సర్దారు పటేలు గ్రూపు, హనుమాన్ గ్రూపు, అశోక్ గ్రూపు, సుభాస్ గ్రూపు. ఈ గ్రూపులు ఉదయం 6 గంటలనుంచి 10-30 వరకు మధ్యాహ్నం 1-30 లనుంచి సాయంత్రం 5 గంటలవరకు పనిచేసి స్థానిక కార్మికులు రోజులో పూర్తిచేయు పనిని అధిగమించటమే కాక పనిచేయుటలో ఒకముచిస్థాయిని పాటించ కలిగారని వారంలో ఎక్కువ పనిచేసిన ఖైదీలగ్రూపునకు ఒకజాతీయ జండా, ఒక రోలింగ్ కప్పు బహూకరించబడుతుంది. ఈ క్యాంపుజైలులో ఉన్న ఖైదీలు తమలో తాము తిట్టుకొనే పద్ధతికి స్వస్తి చెప్పారు. ఇదే వారి ప్రత్యేకత. రాష్ట్ర సమాచార శాఖ ప్రతినిధి సర్దారు పటేలు గ్రూపు నాయకుడు శ్రీ టి. లక్ష్మయ్యను అడిగిన ప్రశ్నకు ఆయన చెప్పిన జవాబులో ఖైదీలకు, ఈ ఆరుబయలు బందిఖానాకుపర్యాటు చేయడంవల్ల జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమంలో పాల్గొనుటకు నీలుకల్పించటమేకాక వారిలో సంస్కార భావాలు కలగడానికి యెంతో అవకాశమేర్పడిందన్నారు. శ్రీలక్ష్మయ్య 10యేండ్ల జైలుశిక్షను అనుభవిస్తున్నఖైదీ. నాగార్జునసాగరు నిర్మాణంలో పాల్గొంటున్నందుకు సంతోషమును వెల్లడిస్తూ ఈకృషివల్ల లక్షలాది ప్రజల ఆర్థిక పరిస్థితులు మెరుగుపడగలవన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారాయన ప్రాగాటూల్స్ దాసుహత్యకేసులో శిక్షపడ్డ శ్రీ ఎ. పెంటయ్య అనే ఒక ఖైదీ మాట్లాడుతూ తమకందరికి ఒక గ్రంథాలయం, పఠన మందిరం, పాఠశాల, ఇండోరు గేమ్సు ఒక ఆస్పత్రి ఉన్నాయన్నారు. తాముచేస్తున్న ఈ బృహత్తరకృషిదృష్ట్యా తమకు ఎక్కువరిమిషన్ ఇస్తే బాగుంటుందన్న అభిప్రాయాన్ని ఖైదీలలో కొందరు వెల్లడించారు.

ఇక్కడిఖయిదీలంతా నిజాయితీతోను క్రమశిక్షణతోను వ్యవహరిస్తున్నారు. జైలుసూపరింటెండెంటు శ్రీ సి. బి. కపాడియా మాట్లాడుతూ ఒకరోజు రాత్రి వచ్చిన పెనుగాలివల్ల క్యాంపునకు అమర్చిన రేకులన్నీ పైకి లేచినవన్నారు. అది కాగుచికట్లలముకొన్న రాత్రిసమయమని, అప్పుడు వర్షము విడువకుండా పడుతున్నదని ఆ సమయంలో ఒకరికొకరు చూచుట కూడా కష్టమైనదన్నారాయన. అయితే అక్కడి ఖయిదీలంతా నిజాయితీని క్రమశిక్షణను నిరూపించుకొనుటయే కాక ఆపత్సమయంలో జైలుఅధికారులకు యెంతగానో తోడ్పడ్డారని జైలు సూపరింటెండెంటు శ్రీ కపాడియా అన్నారు. ప్రయోగాత్మకంగా తాము నిర్వహిస్తున్న ఆరుబయలుబందిఖానా నూటికినూరుపాళ్ళు విజయవంతమైనదన్నారాయన.

ఉపఎన్నికల పరాజయాల పరిశీలక కమిటి

ఇబ్రాహిం అనుభవాలపై పరిశీలన

న్యూఢిల్లీ, జులై 20

ఇటీవల జరిగిన పార్లమెంటు ఉపఎన్నికలలో పార్టీకి సంబంధించిన అపజయాలకు సంబంధించిన కారణాలను గురించి పరిశీలించుటకై శ్రీ గుల్జారీలాల్ నందా ఆధ్వర్యతనమర్పాటైన ఉపసంఘ సభ్యులు, అజాతశాత్రు ఉపఎన్నికలలో పార్టీ అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయిన శ్రీ హఫీజ్ మహ్మద్ ఇబ్రాహీంతో ఉపఎన్నికలలో ఆయనపొందిన అనుభవాలను గురించి చర్చలు జరిపారు.

అజాతశాత్రు పార్లమెంటు నియోజకవర్గంలో జరిగిన ఉపఎన్నికలలో ఆచార్య కృపలానీతో పోటీ చేసి శ్రీ హఫీజ్ ఓడిపోయారు.

ఈ కమిటీ సభ్యులు వచ్చేవారము సమావేశమై ఫరూఖాబాదు, రాజకోట పార్లమెంటు నియోజకవర్గాలలో జరిగిన ఉపఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులుగా పోటీచేసి ఓడిపోయిన డా॥ కేస్కర్ శ్రీ బెహాలాల్ భోపితమ ఓటమిని గురించి తెలుపు కారణాలను వింటారు.

మెదక్ జిల్లాలో ఎల్.డి.సి. సస్పెన్షన్

పనిలోఅజాగ్రత్తగాఉన్నాడన్న ఆరోపణపై

సంగారెడ్డి, జులై 20

మెదక్ జిల్లా అధికారుల సమన్వయ సమావేశం ఈనెల 17 న సంగారెడ్డిలో మెదక్ కలెక్టర్ శ్రీ సి. వి. శాస్త్రి అధ్యక్షతన జరిగింది. కలెక్టర్ శ్రీ శాస్త్రి ప్రసంగిస్తూ అప్పారీ బకాయిలను వసూలు చేయుటకై ప్రత్యేక కృషి చేయవలసిందని తహసీల్దార్లకు హితవు చెప్పారు. విధినిర్వహణలో అజాగ్రత్తతోవ్యవహరించాడన్న ఆరోపణ చేయబడ్డ ఒక లోయర్ డివిజన్ గుమాస్తాను కలెక్టర్ సస్పెండ్ చేశారు.

(ఎ. ఎన్. ఎస్.)

2 వ వారం

రక్త సంబంధం

తా: రామారావు, సావిత్రి, దేవిక, రాంతారావు, రేలంగి.

జగత్
(హైదరాబాద్)

ఆటలు: 3-15, 6-30, 9-30

నేటి రాత్రి — నేటి రాత్రి

బి. ఎ. ఎస్. ప్రొడక్షన్స్: **రాజు-పేద** క్రొత్తప్రింటు (తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, లక్ష్మీరాజ్యం, కె.శే. ఆర్. నాగేశ్వరరావు, రేలంగి, అమ్మాజి, మాస్టర్ సుధాకర్.

దర్శకత్వం: బి. ఎ. సుబ్బారావు

రాజేశ్వర్-హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

మల్టి కాంప్లెక్స్ ఇంజక్షను

నరములు బలహీనతకు, అనేక రకములైన విటమినుల లోపమువలన కలుగు బాధలకు,

రామ బాణము, 10 మి.లి. వయలు రు. 3-50 పోస్టేజి రు. 1-25

ఇండియన్ మెడిసిన్ హౌస్

విజయవాడ- 2.

10 వ సంయుక్త వారం

శ్రీ రాజరాజేశ్వరి ఫిలిం కంపెనీవారి

ఆప్తమిత్రులు

తా॥ ఎన్. టి. రామారావు, కాంతారావు, కృష్ణకుమారి, రాజసులోచన, కన్నాంబ, రేలంగి, గిరిజ, మిక్కిలినేని, పెరుమాళ్లు.

దర్శకత్వం: కె. బి. నాగభూషణం

రాహత్ రీగల్
ముషీరాబాద్ ఖైరతాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30

—ఈస్టిండియా విడుదల.

ప్లాజాటాకీస్-సికింద్రాబాద్, ఫోన్ నెం. 73655

3వ వారం

42 మంది అంతర్జాతీయ నటుల బృందముతో తీయబడిన చిత్రం.

నేడు 2 ఆటలు: 5-45 మరియు 9-30.

కాంప్లిమెంటరీలు చెల్లవు

6 వ సంయుక్త వారం

తప్పులేకుండా శిక్షించబడిన బాలిక గాథ.

ఫిలిమ్ భారతి:

నర్తకి

సునీల్ దత్ • నన్దా

దర్శకత్వం: నితిన్ బోస్. సంగీతం: రవి.

తా: సునీల్ దత్, నన్ద, ఓం ప్రకాష్, ఆగ, ప్రేమబాల, నానాపాల్సీకర్.

జిమ్ఖాన్ హైదరాబాద్.

అజంతా సికింద్రాబాద్

ఆటలు: 3-15, 6-30, 9-30

అజంతాలో స్త్రీలకు ప్రత్యేక ఏర్పాట్లు గలవు.

—భూరోమల్స్ విడుదల.

9 వ సంయుక్త వారం!

టానీవాకర్ సమర్పించు:

కౌన్ అప్నా కౌన్ పరాయ

దర్శకత్వం: నిరంజన్. సంగీతం: రవి. లిరిక్స్: షకీల్ బదయుని.

రచన: ముస్తాక్ జలీలి (హైదరాబాద్)

తా: వహీదా రెహమాన్, జానీవాకర్, విశ్వకుమార్, నిరూపరాయ్, షమ్మీ, సౌదాగర్ సింగ్.

లిబర్టీ హైదరాబాద్ — ప్రకాష్ హైదరాబాద్ — మనోహర్ సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 8-30, 6-30. 9-30 గం॥

—శ్రీబాలాజీ పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి — నేటి రాత్రి

ప్రేక్షకులుకోరే ఆకర్షణీయ వినోదాత్మక చిత్రాన్ని ఆర్. సి. తల్వార్ సమర్పించారు

ఏక్ దిల్ సౌ అఫ్సానే

నిర్మాత, దర్శకుడు: ఆర్. సి. తల్వార్.
సంగీతం: శంకర్ - జైకిషన్.
లిరిక్స్: శైలేంద్ర, హసరత్
కథ, సంభాషణలు: ఇందర్ రాజ్ ఆనంద్

తా: రాజ్‌కపూర్, వహీదా రెహమాన్, లలితాపవార్.

అశోక్ హైదరాబాద్ — కమల్ హైదరాబాద్ — నటరాజ్ సికింద్రాబాద్

అన్ని థియేటర్లలో నేడు, 4 ఆటలు: ఉ॥ 11-45, 3-00, 6-15, 9-30.

అడ్వాన్సు బుకింగ్: ప్రతిరోజు ఉ॥ 11-00నుండి 1-00 గం. మరియు ఆటల సమయములలో

—రామకృష్ణా పిక్చర్స్ విడుదల.

హైదరాబాద్-ఎ

సోమవారం జులై 22

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని: సుదర్శనాష్టకం, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 ప్రస్తుతాంశం, 7-20 పేరిసుబ్బారావు: వయొలిన్ 8-00 ఆం-వా, 8-15 దేశభక్తి పాటలు: సమర్పణ ఎస్. విజయలక్ష్మి, 8-30 బసవరాజ్ రాజగురు: ఖయాల్, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 ఉన్నతపాఠశాలలకు, 12-10 హైదరాబాదు బివలె 12-30 కార్మికులకార్యక్రమము (విజయవాడ నుండి రిలే 1-00 బసవరాజ్ రాజగురు: ఖయాల్, 1-30 లలితసంగీతం, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 హైదరాబాదు బివలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాదు బివలె, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-20 కదంబకార్యక్రమము (హిందీ), 7-00 తె-వా, 7-15 ప్రసంగం ఉర్దూ), 7-30 హైదరాబాదు బివలె, 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 మహారాణా ప్రతాప్ నాటిక రచన: వి. సహజానంద, 10-30 ఆం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి. జనగణమన.

హైదరాబాద్-బి

89.42 మీ (3355 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎవలె, 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11-40 హైదరాబాద్ ఎ వలె, 12-10 పేరిసుబ్బారావు: వయొలిన్, 12-30 హైదాబ్ ఎవలె, 2-00 వాతావరణసూచన, వాద్యకదంబం, వేణువు, వీణ నాదస్వరం. 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము: 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ఎస్.ఎస్. శ్రీనివాస్: వేణువు కె. అనంతరామరావు: వయొలిన్, కల్లూరి శివరామకృష్ణ మోహనరావు: మృదంగం, ఎస్. వెంకటరమణ ఘటం, 8-30 ఢిల్లీనుండి రిలే, 8-40 ఎస్.ఎస్. శ్రీనివాస్: వేణు, 8-55 హైదరాబాదు ఎ వలె, 9-15 ఢిల్లీనుండి రిలే, 9-25 విరామ సంగీతం, హైదరాబాదు ఎవలె, 10-35 వాతావరణసూచన. ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 ఆం-వా. 6-45 భక్తిరంజని: (హైదరాబాద్ నుండి రిలే), 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 నేటి విశేషం, 7-20 దేశభక్తి గేయాలు, 7-30 వసంతాగోపాలం: వయొలిన్, 8-00 ఆం-వా, 8-15 హైదరాబాదు బివలె, 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానము, 11-40 ఉన్నతపాఠశాలలకు (హైదరాబాదునుండి రిలే), 12-10 భారతదేశం: చైనా భూతం రూపకము, 12-30 కార్మికులకార్యక్రమము, ఐక్యభారత-పురాణయుగం ప్రసంగం, 1-00 వసంతాగోపాలం: వయొలిన్, 1-30 ఫిల్మ్ సంగీతం 1-40 హిం-వా, 1-50 తె-వా 2-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సంగీతకచేరీ, (హైదరాబాదునుండి రిలే), 8-30 ఢిల్లీనుండిరిలే, 8-40 సంగీతకచేరీ, [హైదరాబాద్ నుండిరిలే], 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 ఢిల్లీనుండి రిలే, 9-30 మహారాణా ప్రతాప్ నాటిక (హైదరాబాదు నుండిరిలే) 10-30 ఆం-వా, 10-35 వాతావరణ సూచన: ప్రసార సమాప్తి, జనగనమన.

సంగారెడ్డిలోని స్కూళ్ళను రాష్ట్ర విద్యాశాఖాధికారి తనిఖీ

సంగారెడ్డి, జూన్ 20

రాష్ట్ర విద్యాశాఖాధికారి శ్రీ వామన్ రావు సంగారెడ్డిలోని అన్ని స్కూళ్ళను, జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంతో సహా ఈ నెల 18 న తనిఖీచేశారు.

జూలై 26 న విడుదల

కమల్
హైద్రాబాద్

రాజేశ్వర్
సికింద్రాబాద్

మరియు లక్ష్మి-వరంగల్

—ఎస్. ఎన్. ఎ. పి. విడుదల

అసాధారణ ప్రకటన

మెసర్స్: కపూర్‌చంద్ అండ్ బ్రదర్స్, బొంబాయి నుండి 16-7-68 ను డి నిజాం సర్క్యూట్‌కు దిగువ చిత్రముల డిస్ట్రిబ్యూషన్ మరియు విడుదల హక్కులను పొందియున్నామని తెలుపుటకు సంతసించుచున్నాము.

గురుదత్ సిల్వర్‌జుబ్లీ చిత్రం:
చౌద్వీ-కా-చాంద్ పూర్తి నిడివి పంచరంగులలో కొత్త ప్రింటు)

థాయ్ ఇన్‌ఫర్మేషన్ సర్వీసెస్ కం. లిమిటెడ్ సమర్పించు: **అంగూలిమాల** (గేవాకలర్)

గురుదత్ ఫిలిమ్: **కాగజ్ కి ఫూల్** (సినిమాస్కోపు)

ప్రమేష్ సైగల్స్: **షోలఔర్ పబ్‌నమ్**

శేఖర్ సమర్పించు: **బ్యాంక్ మేనేజర్**

క్వాలిటీ పిక్చర్స్ సమర్పించు: **నాచ్ ఘర్!**

శాంతినికేతన్ ఫిలిమ్స్: **సి. ఐ. డి. గర్ల్**

చౌదరి ప్రొడక్షన్: **సోని మహివాల్**

బుకింగ్ కొఱకు సంప్రదించండి:

మెసర్స్ శ్రీబాలాజీ పిక్చర్స్

రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్.
ఫోన్: 73202

సత్యమే భగవత్స్వరూపం

---మహాత్మాగాంధి

గాంధీమహాత్ముని చిన్నతనంలో ఆయన హరిశ్చంద్రుని కథ విన్నారు. ఆయన మనస్సుపై అదిహత్తుకుపోయింది. ఆగాధ ఆయన జీవితాన్ని తీర్చిదిద్దింది, సత్యాన్వేషణలో ఆయనకు స్ఫూర్తి పదమైంది. తన ఆత్మకథలో మహాత్ముడిలా వ్రాశారు.

"ఈ నాటకం..... "హరిశ్చంద్ర"..... నా హృదయాన్ని ఆకర్షించింది. దాన్ని సందర్శించడానికి విసువులేదు. నాకు అవేస్మృతులు- నేనే ఎన్నో పర్యాయాలు హరిశ్చంద్రపాత్ర ధరించినట్లు.....ప్రతి వారూ హరిశ్చంద్రునివలె సత్యపరాయణు లెందుకుకారు? దివారాత్రాలూ ఈ ప్రశ్నే నామదిలో మెదిలేది. హరిశ్చంద్రుడు నిలిచిన అగ్ని పరీక్ష లన్నింటికీ నిలిచి సత్యానుసరణ కావించాలన్న ఆదర్శమొక్కటే నాకు స్ఫూర్తినిచ్చింది. హరిశ్చంద్రుని గాథను అక్షరాలా విశ్వసించాను. నాకు హరిశ్చంద్రుడొక సజీవసత్యం. ఈనాడా గాథ చదివినా మునుపటి వలె నా మనస్సు ఆర్ద్రమౌతుంది; తలుచుకుంటేనే బాష్పాలు స్రవిస్తాయి."

పృథ్వీరాజ్ నటించిన
ఆదర్శలోక్ చిత్రం

హరిశ్చంద్ర తారామతి

తారాగణం: జయమాల, బి. ఎన్. వాన్ ఉల్లాస్, తివారీ, పాలెన్, బాబ్లూ

మీ అభిమాన థియేటర్లలో త్వరలో విడుదల

—రామకృష్ణా పిక్చర్స్ రిలీజ్

ఆంధ్రప్రాంత మంతటా మరియు మైసూరులో విజయవంతంగా 4 వ వారం నడుస్తున్నది



మీ అభిమాన థియేటర్లలో త్వరలో విడుదల

—ధనలక్ష్మి పిక్చర్స్ విడుదల.

Edited Printed and published by N. Narothma Reddy M. A. for the Golkonda publication Ltd. at Golkonda printing paees Hyderabad A.

చూడండి! నేడే చూడండి!!

వాసవి ఫిలిమ్స్:

అనుబంధాలు

నిర్మాత: కె. వెంకటేశ్వరరావు
దర్శకత్వం: రామకృష్ణ
సంగీతం: ఎమ్. బి. శ్రీనివాస్

తారా: జగ్గయ్య, కృష్ణకుమారి, గుమ్మడి, రమణారెడ్డి, సూర్యకాంతం, పద్మనాభం, బేబీ పద్మిని.

దీపక్- హైదరాబాద్
నేడు 4 ఆటలు: 11-0, 2-30, 6-0, 9-30

అంజలి- సికింద్రాబాద్
నేడు 4 ఆటలు: 10-30, 2-30, 6-00, 9-30.

మరియు శ్రీనివాస్- వరంగల్
---శ్రీ ఫిలిమ్స్ విడుదల.

తాను చేసిన నేరాన్ని భార్యపైనెట్టిన భర్తను ఆమె ఏం చెయ్యాలి?

తేదీ సమీపిస్తున్నది

సి.కె.సి వారి

పతిగౌరవమే సతికానందం

(అందరికీ ఆనందం)

థియేటర్లకై ఎదురు చూడండి

నిజామ్ రాష్ట్రమంతటికీ
ఉదయశ్రీ పిక్చర్స్ చే
హక్కులు నిర్వహించబడుచున్నవి

నిజామాబాదులో చక్కెర కటకట

(గోల్కొండ పత్రికప్రతినిధి)

నిజామాబాద్, జులై 20

నిజామాబాద్ పట్టణంలో చక్కెర దినదినము బ్లాక్‌మార్కెట్‌లో ధర పెరుగుచున్నది. కంట్రోల్ ధరకు దొరుకుటదుర్లభంగాఉన్నది. బ్లాక్‌మార్కెట్‌లో కిలో ఒక్క టికిరెండురూపాయలు చొప్పున అమ్మబడుచున్నది.

రిటెల్ డీలర్స్‌వాండ్లివద్దకి ప్రజలు వెళ్ళి చక్కెర ఇవ్వుమని అడుగుతే అయిపోయినదనీ, ఇంకా కోటారాలేదని సమాధానాలు చెప్పుచున్నారనీ నూప్రతినిధులతో పౌరులు చెప్పారు.

జిల్లా కలెక్టర్, ప్రభుత్వముతో నిజామాబాద్ పట్టణమునకు సరిపడు కోటగురించి సత్వరము ప్రయత్నించి పౌరులపాట్లను తొలగించి చక్కెర సప్లయి కంట్రోల్ ధరకు దొరుకునట్లు చూడవలయునని పౌరులు కోరుచున్నారు. చక్కెర బ్లాక్ మార్కెట్ దాదాపు అన్నిప్రాంతములలో జరుగుచున్నదని తెలుస్తున్నది.